www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
ఆదివారం 6, జూలై 2025
సంపుటి : 15
సంచిక : 244
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

## కేసీఆర్ వద్దు...
# నేను చాలు

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో... చేయలేదో తెలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ ప్రతిసవాల్



వివరాలు 2లో..

## అసెంబ్లీలో
# చర్చకు రెడీ

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన

ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



## ఆసుపత్రి నుంచి నందినగర్ ఇంటికి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.



## చిన్నారుల భద్రతకు
# పటిష్ట వ్యూహం

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..





చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

4

- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

## బీజేపీ సారధిగా
# బాధ్యతలు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ

2వ పేజీలో

భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు.





2

## రాజాసింగ్‌పై వేటు?
## ఆమోదం వైపు మొగ్గు

ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన
త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

## శ్రీకృష్ణనగర్ బస్తీలో
# మురుగునీరు పారకం

### మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ– హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.



# కేసీఆర్ వద్దు... నేను చాలు

**సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా**

**ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం**

**ఈ చర్చకు కేసీఆర్ అవసరం లేదు...నేను చాలు**

**మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ ప్రతిసవాల్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

# అసెంబ్లీలో చర్చకు రెడీ

**ఏ అంశమైనా చర్చకు మేం సిద్దం**

**బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు**

**ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక**

**కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆ ర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయ పడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# రాజాసింగ్‌పై వేటు?

# ఆమోదం వైపు మొగ్గు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు- తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు- సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు- తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు- చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు.

# చిన్నారుల భద్రతకు పటిష్ట వ్యూహం

**సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు**

**లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు**

**పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం**

**లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**









**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్- 2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.





# బీజేపీ సారధిగా బాధ్యతలు

**గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు**

**బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు**

**మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.





# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

### రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా డా, పాలడుగుల, సురేందర్ (అక్షిత)





**వరంగల్, అక్షిత బ్యూరో:**

జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో



రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా తృతీయ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఆ యూనియన్ లు తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించి జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో హనుమాన్ ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సానిక్ తదితరులతో పాటు వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక..**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజాదర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావండ్లపల్లి కిరణ్ కుమార్ (నవతెలంగాణ), ఆకోజు సాంబయ్య (ఆర్టిఐ నీఘా), బాదం సురేష్ (వాయిస్ ఆఫ్ వార్డ్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామినాదం (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా డా,పాలడుగుల సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి...వరంగల్ సీపీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏ. ఎస్. ఐ లుగా పదోన్నతి పొందిన పి. శ్యాం సుందర్, ఎస్. ప్రభాకర్, టి. కట్టస్వామి, వి. శంకర్, ఏ. అర్జున్ లు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుష్టాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఏఎస్ఐలకు సూచించారు.

## నగరంలో సోషల్ మీడియా పాపులర్ స్టార్ ఓర్రీ సందడి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**




సోషల్ మీడియా పాపులర్, బాలీవుడ్ సంచలనం ఓర్రీ మొదటిసారి నగరానికి వచ్చి అభిమానుల మధ్య సందడి చేశారు. శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని బిగ్ బుల్ రెస్టారెంట్ లో అభిమానులతో కలిసి పలు పాటల పైన నృత్యాలు చేసి అభిమానులను ఉత్సాహపరిచాడు. ఈ సందర్భంగా ఓరి మాట్లాడుతూ హైదరాబాదు నగరానికి రావడం చాలా సంతోషకరమని ఇక్కడి వంటకాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నవని, నాపై హైదరాబాదు ప్రజలు పెద్ద ఎత్తున అభిమానాన్ని చాటుకున్నందుకు కృతజ్ఞతలు అంటూ, తాను ఇక్కడి ప్రజలతో కలిపిన ఈ సమయం ఎప్పటికీ మర్చిపోనని అన్నాడు. అనంతరం అభిమానులతో కలిసి ఫొటోలు దిగాడు. చిత్రాల కోసం కూడా పోజులిచ్చాడు ఈ కార్యక్రమంలో .బిగ్ బుల్ నిర్వాహకులు శశిధర్ కాశి, సాయి సూరేపల్లి లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన... కోడూరుశివకుమార్ గౌడ్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గంపల ( పట్నం) బాలవ్వ అనారోగ్యంతో మృతిచెందగా.... విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి... మనోధైర్యం చెప్పి అంతక్రియల గాను 5000/- ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన...కోడూరు శివకుమార్ గౌడ్ ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్నీ ఆదుకుంటున్న శివకుమార్ ని గ్రామస్తులు..అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నడిమింటి అంజయ్య, బాలయ్య, యాపచేట్టు బాలస్వామి, వెంకటేశం, పెర్ణ ఎల్లయ్య, బందెల బాలస్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 8 న ఘనంగా సీత్లా భవాని పండగ

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

ఈనెల 8 న గిరిజన బంజారా సంస్కృతి సీత్లా భవాని పండగను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ , సంత్ సేవాలాల్ కమిటీ గౌరవ అధ్యక్షులు ధరావతు జుమ్మిలాల్ నాయక్ గిరిజనులు ఘనంగా నిర్వహించాలని అన్నారు. వారు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ గిరిజనులు పశుసంపద, రక్షణ కోసం, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుంచి ఆనవాయితీ వస్తున్న సీత్లా పండుగ ఉత్సవాలు గిరిజనులు ప్రత్యేక భక్తి శ్రద్ధతో జరుపుకుంటారు. వర్షాకాలం ప్రారంభంలో పెద్ద పూసల పార్టీలో గిరిజన తండాల్లో సీత్లా పండుగ సందడి కనిపిస్తుంది అన్ని గిరిజన తెగల్లో ఈ పండుగ జరుపుకోవడం విశేషం స్థానికంగా ఈ పండుగను దాటుడు పండుగగా కూడా గిరిజనులు పిలుస్తారు. పూర్వం గిరిజనుల పెద్ద మనిషి లో కలలోకి సీత్లా మాత గిరిజనులు ఏడుగురు దేవతల్లో చిన్నదైనా సీత్లా దేవత కనిపించి తనను పూజిస్తే పశుసంపద దక్కుతుందని చెప్పడంతో అప్పటినుండి గిరిజన తండాల్లో ఈ పండుగను జరుపుకోవడం ఆనవయితిగా వస్తుంది. ఆదివాసి గిరిజనులు లంబాడి తండాలను గుర్తించారంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించారని అన్నారు. 20, 25 సంవత్సరాల కిందట ఇందిరమ్మ ఇల్లు కట్టినారు అని అన్నారు. గత పది పదిహేను సంవత్సరాల నుండి గత పాలకులు గిరిజన తండాలను పట్టించుకోలేదు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది గిరిజన తండాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై గిరిజన వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ రాష్ట్ర



ప్రభుత్వనికి ఇప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు..ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినట్లుగానే లంబాడి గిరిజన తండలలో అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే సీత్లా పండగకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంత్ సేవాలాల్ మండల అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు కిష్టు నాయక్, మాజీ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రామోజీ, ఉపాధ్యక్షులు హీరు నాయక్, మోహన్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, సుధాకర్ నాయక్, రాజశేఖర్, లఘుపతి, భాస్కర్ నాయక్, సోమన్న,భూక్య కుమార్, బిచ్చు నాయక్, సైదా నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో వైభవంగా జరిగిన వారాహిదేవి నవరాత్రులు..

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**





శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో తొమ్మిది రోజులుగా వారాహిదేవి నవరాత్రుల ఉత్సవం ను ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్ ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నాని పంతులు మార్గ దర్శనంలో భక్త మహాశయులచే వైభవోపేతము గా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తో ముగిసిన వారాహి దేవి నవ రాత్రుల కార్యక్రమం అనంతరం శనివారం రోజున అమ్మ వారి భక్తులు పల్లకి సేవా కార్యక్రమాలు కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ బి.ఎస్.ఎన్ సాయి , జనరల్ సెక్రటరీ శ్రావణ్ నాయుడు, బండారి మనోహర్ రాజ్, స్వామి, సురేష్, రవి, శ్రీకాంత్ యాదవ్,అనోక్, నవీన్, తేజ, మన్నే ప్రకాశ్, సాయి ఆదిత్య లతో పాటు నాని పంతులు భక్త మహాశయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమరభేరి ఎల్.బీ స్టేడియంలో భారీ సభకు తరలిన మియాపూర్ ప్రతినిధులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం, హైదరాబాద్లో నిర్వహించనున్న "సామాజిక న్యాయ సమర భేరి"మహాసభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ల పిలుపు మేరకు తరలిన మియాపూర్ ప్రతినిధులు ఈ విశిష్ట సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో మియాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యలమంచి ఉదయ్ కిరణ్, వీరమల్ల వీరేందర్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్ గౌడ్, శంకర్, కృష్ణ, నవీన్, వినోద్, తులసి, వంశీ, రత్నాచారి, సురేష్, రాజు,విజయ్ ఇతర ప్రముఖ కార్యకర్తలు మరియు మహిళా నాయకురాళ్లు సమావేశ ప్రాంగణానికి పార్టీ శ్రేణులు అంకిత భావంతో తరలివచ్చారు.ఇది సామాజిక న్యాయం సాధనలో ఒక మైలురాయి కానుంది. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నీ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయ పద్దతి లో అవకాశాలు కల్పించి వారి భాగస్వామ్యంను చట్ట సభలో, శాసన సభ లలో మున్సిపల్, గ్రామ పంచాయతీ లలో ఒక విప్లవాత్మక మార్పు తీసుకు వస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# కలవరపెడుతున్న ఉద్యోగరంగం !

## సంపాదకీయం...

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి



రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి.

నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్ధతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తేల్చుకోవాలి.

సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు

### ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

## కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్దం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

### అసెంబ్లీలో సవరణకు నిర్ణయం

### అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్దత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్దతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# స్మిత్, బ్రూక్ సెంచరీల మోత

**అక్షిత ప్రతినిధి :**

ఎడ్జ్?బాస్టన్? టెస్టు తొలి ఇన్నింగ్స్?లో భారత్?కు ఇంగ్లాండ్ ధీటుగా బదులిస్తోంది. మూడో రోజు టీ బ్రేక్ సమయానికి 355–5తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. యంగ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్ (140), జేమీ స్మిత్ (157) క్రీజులో ఉన్నారు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటు స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలోనే సెంచరీల కూడా పూర్తి చేసుకున్నారు. దీంతో స్మిత్, బ్రూక్ అరుదైన రికార్డులు సాధించారు. 24ఏళ్ల స్మిత్? ఈ మ్యాచ్?లో అదిరే ఘనత సాధించాడు. స్టోక్స్ ఔట్? అయ్యాక క్రీజులోకి వచ్చిన స్మిత్ దూకుడుగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలతో టీమ్ఇండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 80 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. ఇందులో 17 ఫోర్లు ఉండడం విశేషం. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్ హిస్టరీలో ఇంగ్లాండ్? తరఫున వేగవంతమైన శతకం బాదిన మూడో బ్యాటర్?గా రికార్డ్ కొట్టాడు. ఈ లిస్ట్?లో గిల్?బెర్ట్ జెసిప్ (76 బంతుల్లో), జానీ బెయిర్ స్టో (77 బంతుల్లో) సెంచరీలు నమోదు చేశారు. అలాగే ఇంగ్లాండ్ వికెట్ కీపర్ భారత్?పై టెస్టుల్లో సెంచరీ చేయడం గత 14ఏళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషం. 14ఏళ్ల తర్వాత టీమ్ఇండియాపై సెంచరీ బాదిన బ్యాటర్?గా కీపర్ స్మిత్ ఘనత సాధించాడు. చివరిసారిగా భారత్?పై 2011లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వికెట్ కీపర్ మ్యాట్ ప్రియర్ (103 పరుగులు) సెంచరీ నమోదు చేశాడు. స్మిత్? మాత్రమే కాదు ఈ ఇన్నింగ్స్?లో బ్రూక్ సైతం సూపర్ ఇన్నింగ్స్?తో ఆకట్టుకున్నాడు. అతడు కూడా సెంచరీ బాదాడు. తన కెరీర్?లో ఇది అతడికి తొమ్మిదో శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలోనే బ్రూక్ టెస్టుల్లో 2500 పరుగులు పూర్తి చేసుకన్నాడు. 44 ఇన్నింగ్స్?ల్లో బ్రూక్ 2832 బంతుల్లోనే ఈ మైలురాయి అందుకున్నాడు. దీంతో ఇంగ్లాండ్ తరఫున అత్యంత వేగంగా (బంతుల పరంగా) 2500 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్?గా రికార్డ్ కొట్టాడు. అలాగే ఇంగ్లాండ్ తరఫున అత్యంత వేగంగా 9 సెంచరీలు బాదిన మూడో బ్యాటర్?గానూ నిలిచాడు. బ్రూక్ 44 ఇన్నింగ్స్?లో ఈ ఘనత సాధించాడు. ఈ లిస్ట్?లో బ్రూక్ కంటే ముందు డెనిస్ కామ్ప్?టన్ (37), సట్?క్లిఫ్ (43) ఉన్నారు. ఓవర్?నైట్ స్కోర్ 77–3తో మూడో రోజు ఇన్నింగ్స్? ప్రారంభించిన ఇంగ్లాండ్ తొలుత తడబడింది. తొలి సెషన్?లో ఒకే ఓవర్?లో వరుసగా రెండు వికెట్లు కోల్పోయింది. సిరాజ్ సంధించిన 22వ ఓవర్లో మూడో బంతికి సీనియర్ బ్యాటర్ జో రూట్ (22) క్యాచౌట్ కాగా, ఆ తర్వాత బంతికే కెప్టెన్ బెన్ స్టోక్స్ (0) పెవిలియన్ చేరాడు. దీంతో ఇంగ్లాండ్ 84–5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో స్మిత్?తో కలిసి బ్రూక్ అద్భుత భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ ఇద్దరూ టీ బ్రేక్ సమయానికి 271లి పార్ట్?నర్?షిప్ నమోదు చేశారు. ఈ క్రమంలో స్మిత్ 144 బంతుల్లోనే 150 పరుగులు పూర్తి చేశాడు. ఈ జోడీని విడగొట్టకుంటే ఇంగ్లాండ్ భారీ స్కోర్ చేయడం ఖాయం!





# అద్భుతంగా రాణించిన మహమ్మద్ సిరాజ్

**అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 587 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగుల వద్ద నిలిపింది. మొహమ్మద్ సిరాజ్ చిచ్చుర పిడుగులా ఇంగ్లీష్ జట్టుపై విరుచుకుపడ్డాడు. 19.3 ఓవర్లలో కేవలం 70 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు భారత్ తరపున 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌పై అద్భుతంగా బౌలింగ్ చేయడం ద్వారా సిరాజ్ తన కెరీర్‌లో నాలుగో 5 వికెట్ల ఘనతను సాధించాడు. సిరాజ్ గతంలో ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. 4 సంవత్సరాల క్రితం బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాపై తొలిసారిగా ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు. జూలై 2023లోనూ మొహమ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌పై అద్భుతంగా రాణించి 5 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ 2024 జనవరిలో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులకు 6 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు అతని టెస్ట్ కెరీర్‌లో ఇవి అత్యుత్తమ గణాంకాలు. ఇప్పుడు మియాన్ భాయ్ ఇంగ్లాండ్‌పై కూడా తన బౌలింగ్ సత్తాను మరోసారి చాటుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ ఓపెనర్ జాక్ క్రౌలీని పెవిలియన్‌కు పంపించాడు. జో రూట్, బెన్ స్టోక్స్ వంటి దిగ్గజ బ్యాట్స్‌మెన్ వికెట్లను టపా టపా పడగొట్టాడు. హైదరాబాద్ కు చెందిన ఈ ఫాస్ట్ బౌలర్ షోయబ్ బషీర్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్‌లను కూడా తన ప్రదర్శనతో మోకరిల్లేలా చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో స్కోరు బోర్డులో 587 పరుగులు నమోదు చేయడం ద్వారా భారత జట్టు మ్యాచ్‌పై తన పట్టును బలోపేతం చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగినప్పుడు, వారు కేవలం 85 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు. అయితే, హ్యారీ బ్రూక్ , జేమీ స్మిత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను తిరిగి ట్రాక్‌లోకి తెచ్చారు. ఇంగ్లీష్ జట్టు 407 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో రోజు ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# మేక్ ఇన్ ఇండియాకు షాక్.. భారత్ లక్ష్యాలకు చైనా గండి

### దేశంలో ఐఫోన్ల ఉత్పత్తికి ఎదురుదెబ్బ

### ఫాక్స్‌కాన్ ప్లాంట్ నుంచి 300 డ్రాగన్ ఇంజినీర్లు ఔట్

### అమెరికాతో ట్రేడ్ వార్ నేపథ్యంలో ప్రాధాన్యం

### వ్యూహాత్మకంగా అడుగులేస్తున్న జిన్‌పింగ్ సర్కారు

### మన మార్కెట్‌పై విదేశీ సంస్థల్లో తగ్గుతున్న ఆసక్తి

### ప్రపంచ మార్కెట్‌లో తయారీ హబ్‌గా ఎన్నో ఏండ్ల నుంచి పేరుగాంచిన చైనా.. ఆ హోదాను అంత సులభంగా వదులుకుంటుందా? అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో భారత్‌కు అందివస్తున్న అవకాశాలను చూసి ఊరుకుంటుందా? మోదీ సర్కారు మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను డ్రాగన్ కంట్రీ వ్యూహాత్మకంగా దెబ్బ తీస్తుండటాన్ని చూస్తే ఇప్పుడివే ప్రశ్నలు తలెత్తుతున్నాయి మరి.

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది. ఇన్నాళ్లూ ఐఫోన్ల తయారీకి పొరుగు దేశంపై ఆధారపడిన యాపిల్.. కొంతకాలం నుంచి భారత్‌పై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇక్కడి ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఊపందుకున్నది. అయితే ఇప్పుడు ఫాక్స్‌కాన్ యూనిట్ నుంచి ఏకంగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు వెళ్లిపోతున్నారు. ఇది ఎప్పుడూ జరిగే మార్పు కంటే చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

## వ్యూహాత్మకంగా..

ఓవైపు అమెరికాతో ట్రేడ్ వార్.. మరోవైపు భారత్‌తో సరిహద్దు సమస్యలున్న తరుణంలో చైనా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. ఈ క్రమంలోనే ఇప్పటికే అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిషేధాజ్ఞలు విధించిన జిన్‌పింగ్ ప్రభుత్వం.. అక్కడి నిపుణులు భారత్, వియత్నాం తదితర దేశాల్లో పనిచేస్తుంటే వెనక్కి పిలవాలని కూడా ఆ దేశ కంపెనీలను, రెగ్యులేటర్లకు స్పష్టం చేసింది. తద్వారా తమకు పోటీగా వచ్చే దేశాల్లో నైపుణ్యాభివృద్ధిని అడ్డుకోవాలని భావిస్తున్నది. నిజానికి అమెరికాకు చెందిన యాపిల్.. భారత్‌కు తరలిపోతే, ఆ తర్వాత చైనాలోని ఎన్నో అమెరికన్ టెక్నాలజీ కంపెనీలూ అదే దారిలో క్యూ కడుతాయి. అందుకే పరిస్థితి చేయి దాటకముందే చైనా అప్రమత్తమైందన్న అభిప్రాయాలు ఇప్పుడు అంతటా వినిపిస్తున్నాయి. అయితే ఇదిప్పుడు మేక్ ఇన్ ఇండియాకు శరాఘాతమవుతున్నది.

## ఇతర రంగాల్లో..

టెక్నాలజీ, ఫార్మా, రక్షణ, ఆటో తదితర రంగాల్లో భారత్ పెట్టుకున్న అభివృద్ధి ఆశల్ని చైనా చిదిమేస్తున్నది. భారత్‌కు వద్దామనుకున్న అక్కడి విదేశీ సంస్థల ప్లాన్లకు ఒక్కసారిగా చైనా వ్యూహాలు బ్రేకులు వేశాయనే చెప్పవచ్చు మరి. ఇక అమెరికా–చైనా మధ్య కుదురుకుంటున్న పరిస్థితులు సైతం అక్కడి విదేశీ సంస్థల్లో భారత్‌పట్ల ఇంతకుముందున్న ఆసక్తిని తగ్గించేస్తున్నాయి.

## భారత్‌కు చెక్

2026కల్లా భారత్‌లో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని అమెరికాకు చెందిన యాపిల్ భావిస్తున్నది. ట్రంప్ హయాంలో చైనాను నమ్ముకుంటే ఎప్పటికైనా ఏ రకంగానైనా ఇబ్బందేనని భావిస్తున్న యాపిల్.. భారత్‌ను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నది. ఈ క్రమంలోనే తమ ప్రధాన భాగస్వామి ఫాక్స్‌కాన్‌కు చెందిన భారతీయ ప్లాంట్లలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ని వేగవంతం చేస్తున్నది. అయితే ఈ ప్లాంట్ల నుంచి ఒక్కసారిగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు, టెక్నీషియన్లను ఆ దేశం వెనక్కి పిలిచింది. దీని వెనుక జిన్‌పింగ్ సర్కారు ఆదేశాలున్నట్టు సమాచారం. భారత్‌లో ఐఫోన్ల తయారీకి చైనా ఇంజినీర్లు, ఇతర సాంకేతిక నిపుణులే కీలకం. పైగా భారత్‌లో ఉద్యోగాల్లోకి తీసుకున్న స్థానికుల్లో నైపుణ్యాల పెంపునకు అవసరమైన శిక్షణ ఇచ్చేది కూడా చైనా నిపుణులే. దీంతో ఉత్పత్తితోపాటు ఇక్కడి ఉద్యోగావకాశాలకూ బ్రేక్ పడ్డట్టు అవుతున్నది. నిజానికి రెండు నెలల క్రితం నుంచే భారత్ నుంచి చైనాకు ఎక్స్‌పర్ట్స్ తరలిపోతున్నట్టు బ్లూంబర్గ్ చెప్తున్నది. వీరిలో తైవాన్‌కు చెందినవారే పెద్ద ఎత్తున ఉండటంతో అసలుసిసలైన నైపుణ్యం వీడుతున్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# గడువులు పెడితే కుదరదు..

### జాతి ప్రయోజనాలే ముఖ్యమన్న కేంద్ర వాణిజ్య మంత్రి

### అమెరికాతో ట్రేడ్ డీల్‌పై గోయల్

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

గడువుల మీద ఏ వాణిజ్య ఒప్పందానికీ ఏ దేశంతోనూ భారత్ దిగబోదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ స్పష్టం చేశారు. అమెరికాతోనూ ఇంతేనన్న ఆయన.. జాతి ప్రయోజనాలకే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. అలాంటప్పుడే అగ్రరాజ్యంతోనైనా ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌ను అంగీకరిస్తామని శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు ఇచ్చిన విరామం ఈ నెల 9తో ముగుస్తున్న క్రమంలో మంత్రి పైవిధంగా స్పందించారు. భారత ప్రయోజనాలకు తగ్గట్టుగా డీల్ ఉంటేనే అమెరికాకు తమ అంగీకారం తెలుపుతామని వెల్లడించారు. కాగా, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు ఓ భారత బృందం ఏర్పాటైన విషయం తెలిసిందే. ఆటో రంగంలో 25 శాతం, ఉక్కు–అల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాలను ఈ చర్చల్లో భారత్ ప్రస్తావనకు తెస్తున్నది.

**ఇతర దేశాలతోనూ..**

అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ), న్యూజీలాండ్, ఒమన్, చిలీ, పెరు తదితర దేశాలతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్‌టీఏ) కుదుర్చుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్నట్టు మంత్రి గోయల్ ఈ సందర్భంగా తెలిపారు.

## చదువుకుంటామన్న చిన్నారులకు అండ

### నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ



**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో..మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ–, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు– చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చువుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు–, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

## పనివేళలను సవరించిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## నీటికుంటలో పడి అక్కాతమ్ముళ్ల మృతి

**అదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్ సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు– వెల్లడించారు.

## రోడ్డుప్రమాదంలో లస్కర్ మృతి

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

రోడ్డు ప్రమాదంలో ఇరిగేషన్ లస్కర్ మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని రావినూతల గ్రామంలో శుక్రవారం జరిగింది. కలకోట గ్రామానికి చెందిన యంగల అప్పయ్య (50) ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో లస్కర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కలకోట గ్రామం నుంచి బోనకల్లులో గల ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయానికి తన బైక్‌పై బయల్దేరాడు. రావినూతల గ్రామం వద్ద బర్రె బైక్‌కు తగలడంతో కిందపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలిసిన బోనకల్లు సబ్ డివిజన్ డీఈఈ తమ్మరపు వెంకటేశ్వర్లు, ఏఈఈ రాజేశ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అప్పయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## రోడ్డు దాటుతుండగా దూసుకొచ్చిన బస్సు

**క్లీనర్ అప్రమత్తతో స్కూల్ పిల్లలకు తప్పిన ముప్పు**

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేటలో స్కూల్ విద్యార్థులకు భారీ ప్రమాదం తప్పింది. ప్రతీ రోజులాగే ఈరోజు కూడా విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు బస్సు ఎక్కారు. స్కూల్ వద్దకు వాహనం చేరుకున్న వెంటనే వారంతా ఒకరి తరువాత ఒకరు దిగి లోపలికి వెళు తున్నారు. ఇదే సమయంలో జరిగిన ఓ ఘటన అక్కడి వారిని భయాందోళనకు గురిచేసింది. అయితే వాహనం డ్రైవర్, క్లీనర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పిల్లలకు పెను ప్రమాదం తప్పినట్లైంది. చిన్నారులంతా క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. శుక్రవారం ఉదయం కేసీపీ క్వార్టర్స్ నుంచి విద్యార్థులను పాఠశాలల్లో దింపేందుకు కంపెనీ వాహనం క్వార్టర్స్ వద్దకు వెళ్లింది. పిల్లలు అందరూ ఎక్కిన తర్వాత బస్సు బయలుదేరింది. ఆ తరువాత బజాజ్ షోరూం సమీపంలో వాహనాన్ని ఆపి స్కూల్లోకి పిల్లలను పంపించేందుకు బస్సు నుంచి డ్రైవర్, క్లీనర్ కిందకు దిగారు. అయితే వారు రోడ్డు క్రాస్ చేసి వస్తున్న సమయంలో కోదాడ రోడ్డు వైపు నుంచి ఓ ప్రైవేటు స్కూల్ బస్సు అతివేగంగా దూసుకొచ్చింది. తన బస్సుకు బ్రేక్ ఫెయిల్ అయ్యిందంటూ డ్రైవర్ గట్టి గట్టిగా అరిచాడు. పిల్లల మీదకు రాబోతున్న బస్సును వెంటనే గమనించిన డ్రైవర్, క్లీనర్ సమయస్ఫూర్తితో చిన్నారులను అక్కడి నుంచి తప్పించేశారు. దీంతో పిల్లలంతా క్షేమంగా బయటపడ్డారు. డ్రైవరు, క్లీనర్ గమనించకపోతే బస్సు దూసుకొచ్చి పిల్లలపైకి వెళ్లలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో 15 నుంచి 20 మంది పిల్లలు రోడ్డు దాటుతున్నారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్‌ను ఎస్సై రాజు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

**శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు**

**వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన**

**2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం**

**పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**

**క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ**

**జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**




**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు– చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు–, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు– కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశర చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు– తెలిపారు. 2023–24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028–29 నాటికి రూ. 6,38,946కు, 2047–48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు– వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు– తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు– తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు– చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.




## ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

**ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు**

**పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం**

**భారత్ బలగాల సమిష్టి విజయం ఇది**

**డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్**

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కొవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేథస్సుతోపాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి.. ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రిసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.




# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్.. సల్మాన్ ఖాన్ ఫస్ట్ లుక్ రిలీజ్

కండల వీరుడు సల్మాన్ ఖాన్.. కొత్త మూవీకి రెడీ అయ్యాడు. బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ ఫిల్మ్‌లో అతను నటిస్తున్నాడు. ఆ ఫిల్మ్‌కు చెందిన ఫస్ట్ పోస్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఆ లుక్‌లో ముఖంపై రక్తం, ఇనుప వైర్‌తో ఉన్న కర్రను చేతిలో పట్టుకున్నాడు. గల్వాన్ లోయలో ఇండియా, పాకిస్థాన్ జవాన్ల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంతో చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిసింది. గల్వాన్ ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. సైనికులు రాళ్లు, బోర్డర్‌ను రక్షించే ఉద్దేశంతో చైనీస్ ఆర్మీతో మన సైనికులు తీవ్రంగా పోరాడారు. ఆ కథాంశంతో బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ చిత్రాన్ని తీస్తున్నట్లు తెలుస్తోంది. అపూర్వ లఖియా ఈ చిత్రానికి డైరక్షన్ వహిస్తున్నారు. వార్ డ్రామాలో సల్మాన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సల్మాన్ తన లుక్‌కు చెందిన ఓ ఫోటోను షేర్ చేశాడు. చాలా సన్నగా, ఫిట్‌గా ఉన్న ఫోటోను అతను పోస్టు చేశాడు. సల్మాన్ చివరిసారి ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో రిలీజైన సికందర్ చిత్రంలో నటించాడు. ఆ ఫిల్మ్ బాక్సాఫీసు వద్ద పెద్దగా వసూల్ చేయలేదు.



# సెంటిమెంట్ మిస్ చేయని త్రివిక్రమ్..

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈసారి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌కి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ముందు అల్లు అర్జున్‌తో పాన్ ఇండియా స్థాయిలో పురాణ నేపథ్యంలో ఓ భారీ చిత్రం చేయాలని త్రివిక్రమ్ భావించగా, అది కార్యరూపం దాల్చలేదు. అదే కథను ఇప్పుడు తారక్‌తో ప్లాన్ చేస్తున్నట్లు టాక్. అయితే ఆ ప్రాజెక్ట్ మొదలయ్యేలోపు, ఓ మీడియం బడ్జెట్ చిత్రాన్ని పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు త్రివిక్రమ్. ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, త్రివిక్రమ్ విక్టరీ వెంకటేష్ కాంబినేషన్‌లో ఓ కొత్త సినిమా రాబోతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది.ఇది వెంకటేష్‌కి 77వ సినిమా అవుతుందట. అధికారిక ప్రకటన వెలువడకపోయినా, ఈ ప్రాజెక్ట్‌ను సైలెంట్‌గా సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రానికి 'వెంకట రమణ' అనే టైటిల్ పరిశీలనలో ఉందని తెలుస్తోంది. టైటిల్‌కు "కేర్ ఆఫ్ ఆనంద నిలయం" అనే ట్యాగ్‌లైన్ పెట్టనున్నారట. త్రివిక్రమ్ సినిమాల్లో తరచుగా కనిపించే "ఇంటి సెంటిమెంట్" ఇందులోనూ ప్రధానంగా ఉండబోతోందని సంకేతాలు అందుతున్నాయి.



# ఆ సినిమా నాకెంతో ప్రత్యేకం

హాలీవుడ్‌లో సెటిల్ అయిన ప్రియాంక చోప్రా.. భారతీయ సినిమాలు అరాకొరా మాత్రమే చేస్తున్నది. ఎస్.ఎస్.రాజమౌళి, మహేష్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న '%ఎస్ఎస్ఎంబీ%29', హృతిక్‌రోషన్ దర్శకత్వంలో రూపొందనున్న 'క్రిష్ 4'.. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ఇండియన్ మూవీస్ ఈ రెండే. ముఖ్యంగా రాజమౌళి సినిమాలో నటిస్తుండటంతో ఆమెకు సంబంధించిన ఏ వార్త అయినా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయిపోతున్నది. రీసెంట్‌గా ఓ ఆంగ్ల పత్రికకు ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూని మహేష్ అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. తాను ఓ ప్రస్టేజియస్ ఇండియన్ మూవీలో నటిస్తున్నట్లు, ఆ ప్రాజెక్ట్ కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్టు ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపారు. 'నేను ఇండియాను, హిందీ సినిమాలను మిస్ అవుతున్నాను. ఈ ఏడాది ఒక భారతీయ సినిమాకు సైన్ చేశాను.



# ఆపరేషన్ డ్రీమ్ థియేటర్

'సప్తసాగరాలు దాటి' వంటి హృద్యమైన ప్రేమకథా చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు హేమంత్ రావు. ఆయన రూపొందిస్తున్న తాజా చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. డాలీ ధనుంజయ, శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులు. జె. ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ నిర్మిస్తున్నారు. శుక్రవారం డాలీ ధనుంజయ్ న్యూలుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'పుష్ప' సిరీస్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన డాలీ ధనుంజయ్..'666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'లో విభిన్నమైన పాత్రను పోషిస్తున్నారని, ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. కన్నడ, తెలుగు భాషల్లో ఈ చిత్రాన్ని ఏకకాలంలో విడుదల చేయబోతున్నారు.





# నూకరాజుకి హ్యాండ్ ఇచ్చి అతడితో పెళ్లి.. పాపం .. గుండెలు పగిలేలా ఏడ్చాడుగా.!

'పటాస్' కామెడీ షో ద్వారా బుల్లితెరకు పరిచయం అయిన నూకరాజు%-%ఆసియా జంట ఎంతో మంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. పటాస్ తర్వాత 'జబర్దస్త్' షోలో స్కిట్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వీరిద్దరూ జంటగా పలు కామెడీ స్కిట్స్ చేసి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఆన్ స్క్రీన్‌లో ప్రేమికులుగా కనిపించే వీరు, రియల్ లైఫ్‌లో స్నేహితులే అయినప్పటికీ%ె%ప్రేమలో ఉన్నారన్న వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంటాయి.. ఆ మధ్య ఇద్దరి విభేదాలు ఏర్పడి రిలేషన్ బ్రేకప్ అయ్యిందని కూడా గాసిప్స్ వినిపించాయి. అయితే వీటి గురించి నూకరాజు గానీ, ఆసియా గానీ ఇప్పటివరకు స్పందించింది లేదు. ప్రస్తుతం ఈ జంట ప్రొఫెషనల్‌గా బిజీగా ఉంది. ప్రైవేట్ ఆల్బమ్స్, మ్యూజిక్ వీడియోలలో కలిసి పనిచేస్తున్నారు. గతంలో వీరి కలయికలో వచ్చిన "నా గుండె గోదారి", "తాటి బెల్లం", "ఉరితాడు ఉయ్యాలయ్యిందా?", "నా చెల్లెమ్మా" పాటలకు యూట్యూబ్‌లో మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా జబర్దస్త్ ఫేమ్ బాబు దర్శకత్వంలో తెరకెక్కిన "సల్లగుండరాదే" అనే మరో ఫోక్ సాంగ్‌తో తిరిగి ప్రేక్షకుల ముందుకొచ్చారు. జులై 4న ఈ పాట ప్రోమో విడుదలైంది. ఇందులో ఆసియా వేరే వ్యక్తిని పెళ్లి చేసుకొని వెళ్లిపోతే, నూకరాజు ఆమెను మరిచిపోలేక తల్లడిల్లిపోతాడు.

# ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

## పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్


screengrab from video posted on X by @rahulgandhi

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

## వరుసగా ఢీకొన్న బస్సులు

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు–చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు– చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు– బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు– జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు**

**దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**

**ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

# రెవిన్యూ గ్రామానికొక పరిపాలనాధికారి





## విఆర్‌వో, విఏవోలకు మరో అవకాశం

## రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో విఆర్‌వో ,విఎవోగా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్‌వో, విఎవోలకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్‌వో విఎవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు. సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రామ్‌రెడ్డి, వి. భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి , రామకృష్ణారెడ్డి, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఎ యూనిట్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి. ఉపేందర్ రావు. లక్ష్మీ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

## ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం

## కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందమంత్రి పీయూష్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**




ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ– పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె–డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷–లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా–భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం, 6 జులై 2025
పేజీలు : 8

## కోర్టుల తనిఖీ




వార్త 8లో

# విపత్తులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారులకు తెలిపారు. శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారుల బృందం జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్, అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్ , వసీం ఇక్బాల్ ల బృందం రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో ఒక రోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయస్థాయిలో విపత్తుల నిర్వహణ అథారిటీ ఉన్నట్లుగానే జిల్లా స్థాయిలో జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేశామని,ఇందులో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు .వివిధ సందర్భాలలో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేయడం జరిగిందని, ప్రత్యేకించి వడదెబ్బ...మిగతా 2లో



## ఈవీఎం గోదామును పరిశీలించిన... కలెక్టర్

వార్త 8లో



## చిమ్మపూడి ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామాలు

వార్త 8లో

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని కలిసిన మహమ్మద్ జావీద్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ మెంబర్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్.వారికి కండువా కప్పి స్వాగతం పలికారు.



# బాలసదనం పనులు పూర్తి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

వార్త 8లో

# జూబ్లీహిల్స్ బరిలో బొంతు రాంమోహన్?

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..



త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున మాజీ మేయర్,పీసీసీ ఉపాధ్యక్షుడు బొంతు రాంమోహన్ పేరు అనూహ్యంగా ప్రచారంలోకి వచ్చింది. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడటంతో ఉప ఎన్నిక అనివార్యం అయింది.గతంలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గా పనిచేయటంతో అందరితో సత్సంబంధాలు ఉండటం,ప్రజలకు కూడా పేరు సుపరిచితం కావటంతో కాంగ్రెస్ అధిష్టానం మాజీ మేయర్ వైపు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. గతంలో మేయర్ గా పనిచేసినప్పటి నుండి ఇదే నియోజకవర్గ పరిధిలో నివాసం ఉండటం కూడా కలిసి వస్తుంది.తాజాగా శనివారం నాడు తన జన్మదినాన్ని సైతం నియోజకవర్గ పరిధిలో నిర్వహించడంతో ఈ ప్రచారానికి బలం చేకూరుస్తుంది.గతంలో పోటీ చేసిన మాజీ భారత క్రికెట్ క్యాప్టెన్ అజారుద్దీన్ విషయంలో ఈ నియోజకవర్గములో బలంగా ఉన్న ఓ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం కూడా రామ్మోహన్ అభ్యర్థిత్వంపై పార్టీ దృష్టి పెట్టినట్లు ప్రచారంలో ఉంది.ఏది ఏమైనా బీసీ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చి కాంగ్రెస్ మరో మారు తమ పార్టీకి బీసీ ల పట్ల ఉన్న ప్రేమను చాటడానికి ఒక అవకాశంగా ఉపయోగించవచ్చని పావులు కదుపుతున్నట్లు,దాంతో స్థానిక ఎన్నికల్లో కూడా ప్రభావితం చేయవచ్చని భావిస్తుందని సమాచారం.ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతగా రాజకీయ రంగ ప్రవేశం చేసి చర్లపల్లి నుండి కార్పొరేటర్ గా గెలిచి అన్యూహంగా మేయర్ పదవి వరించటం,ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరి పీసీసీ లో కీలక బాధ్యతలు ఇవ్వటంతో ఎమ్మెల్యే టికెట్ రేసులో బొంతు కీలకంగా మారనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## బాలసదనం పనులు పూర్తి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ రహదారిలో కోటి 34 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాలసదనం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శనివారం ఆమె బాలసదనం నిర్మాణ పనులను పరిశీలించారు. బాలసదనం ఆవరణలోకి వర్షపు నీరు రాకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని అన్నారు.బాల సదనం పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ బాలసదనంలో అదనపు బ్లాకులనిర్మాణానికి గాను 60 లక్షల రూపాయల అదనపు బడ్జెట్ కావాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి జిల్లా కలెక్టర్ ను కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆమె ఆదేశించారు. నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## గ్రామాలలో పీర్ల పండుగ సంబరాలు

లింగాల జులై 5 (అక్షిత ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో పీర్లు పండగ ఘనంగా జరుపుకుంటున్నారు, ఉదయం నాలుగు గంటల కు భక్తిశ్రద్ధలతో మజీద్ కి చేరుకొని పీర్లని ఎత్తుకొని నిప్పుల గుండం (అలై) నడుచుకుంటూ వెళ్లి మొక్కిన కోరికలు తీర్చాలంటూ భక్తిని చూపారు, అదేవిధంగా కోమటికుంట గ్రామం దత్తారం గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా పీర్లు అలై బలై తీసుకుంటూ ఎంతో భక్తిశ్రద్ధలతో కులమత బేధం లేకుండా మహిళలు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున మసీదు వద్దకు చేరుకొని దూల దూల కాసిమా దుమ్ము లేపరా కాసింమా అంటూ తప్పెట్ల దరువులతో గ్రామస్తులు యువకులు ఉత్సాహంతో ఆటలాడారు .పీర్ల పండుగ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు ఒక చోటకు చేరుకొని ప్రతి ఒక్కరు అలై బలై తీసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు

## విపత్తులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి

, (మొదటి పేజీ తరువాయి)

వరదలు, తుఫానులు,ప్రమాదాలు, తదితర సమయాలలో తీసుకోవాల్సిన చర్యలపై ఇదివరకే సమావేశాలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లా తుఫాను, వరదలు, తదితర ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఆయా సమయాల్లో ఎలా స్పందించాలో ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవర్ మాట్లాడుతూ పోలీస్ తరఫున జిల్లాలో 12 వ పోలీస్ బెటాలియన్ ఉందని ,ఒక కంపెనీ దళాలు (సుమారు 80 నుండి 100 మంది) కి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద 2021 లో ఆపదమిత్ర వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లాలలో ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక విపత్తుల సమయంలో అవసరమైన రిసోర్సెస్ ఏర్పాటు చేస్తున్నామని, ఆపద మిత్రుల శిక్షణ, విపత్తుల్లో వారు తీసుకోబోయే చర్యలపై అవసరమైన సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఉన్నారు.



# ఢిల్లీలో ఘనంగా తెలంగాణ బోనాలు



రాజేంద్రనగర్, అక్షిత ప్రతినిధి

లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి 11వబోనాల వార్షికోత్సవం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు.ఈ బోనాల ఉత్సవాలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. పాతబస్తీ ఉప్పు గూడ నివాసి ఐన హైదరాబాద్ జిల్లా నాలుగవ తరగతి తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వర్కల సత్యనారాయణ హాజరై బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. పోతురాజులు కళాకారుల నృత్యాలలో ఆయన చిందులు వేస్తూ అమ్మవారికి పూజలు జరిపించారు. ఈ బోనాల ఉత్సవాలు వర్కల శ్రీహరి, బిక్షపతి, ప్రమోద్ కుమార్, కందాడి రాజేష్ వాల్మీకి, బాబర్, శేఖర్ రామరాజు లు పాల్గొన్నారు.



# అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

అవయవ దానంపై ప్రజల్లో .అవగాహన పెరగాలని మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడానికి జీవన్ దాన్ మహాదానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ శాఖ, టీ 9 ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆబ్నుస్ ఫంక్షన్ హాల్ లో నేత్ర అవయవ శరీర దానం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని, అతిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలనే ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. అవయవదానం చేసిన వారు మహాత్ములని, చిరంజీవులుగా మిగిలిపోతారని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావుకేఎంసీ, ఎంజీఎం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ చిలుక మురళి డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ కూరపాటి రమేష్, ప్రభుత్వ సూపర్డెంట్ డాక్టర్ భరత్ కుమార్, మైదం రాజు తహసీల్దార్ ఇక్బాల్, నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీకి 49 మంది ఎంపిక...

## అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా నుండి త్రిబుల్ ఐటీ కి 49 మంది విద్యార్థులు ఎంపిక ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్...
రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ త్రిబుల్ ఐటీ ఆరు సంవత్సరాల కోర్సు కు నిన్న విడుదల చేసిన ఎంపికైన జాబితాలో జనగామ జిల్లాకు చెందిన 49 మంది విద్యార్థులు ప్రవేశం పొందబోతున్నారు ఇందులో కొడకండ్ల మండలం నుండి అత్యధికంగా 15 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశం పొందారు. జాఫర్ గడ్ మండలం నుండి పది మంది విద్యార్థులు ఘనపూర్ నుండి 5 మంది లింగాల ఘనపూర్, చిల్పూర్ ,జనగాం బచ్చన్నపేట మండలాల నుండి ముగ్గురు చొప్పున, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల నుండి ఇద్దరు చొప్పున... మిగతా మండలాల నుండి ఒకరి చొప్పున ప్రవేశం పొందబోతున్నారు, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ కొడ కండ్ల నుండి అత్యధికంగా ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల కొడకండ్ల నుండి ఐదుగురు మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఇలా జిల్లా నుండి 49 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి ఎంపికైన 49 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా జిల్లా నుండి ఎక్కువ మంది విద్యార్థులు సాంకేతిక విద్య పొందడానికి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని,ఇందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా చదివించి పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధిస్తే త్రిబుల్ ఐటీ బాసరలో మన జిల్లా అధిక స్థానంలో సీట్లు పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు జిల్లా పాలనాధికారి రిజ్వాన్ భాషా షేక్ గారు సూచించడం జరిగింది,

# కన్నతల్లి వృద్ధాశ్రమానికి బియ్యం నిత్యావసర వస్తువులు అందజేత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో 40 వ డివిజన్ ఉప్పారోని కుంట ప్రాంతంలోని కన్నతల్లి వృద్ధాశ్రమానికి వరంగల్ రంగసాయిపేటకు ప్రాంతానికి చెందిన కొల్లూరి యోగానంద్ కుమారుడు కీర్తిశేషులు. కొల్లూరి రిషినంద్ 32 జయంతిని కన్నతల్లి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కన్నతల్లి వృద్ధాశ్రమానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా రిషి నంద్ ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ కన్నతల్లి వృద్ధాశ్రమం చైర్మన్ కొండమీది రాజన్ బాబు చేస్తున్న సేవ కార్యక్రమాలు పేద వృద్ధుల కోసం కన్నతల్లి వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం చేస్తున్న సేవలు నచ్చాయని కన్నతల్లి వృద్ధాశ్రమానికి రేకుల షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తమ వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి యోగానంద్ స్వరూప, తుషిత్ నందన్, జోషిక నాథ తో పాటు డాక్టర్ శివకుమార్, రచన శ్రీ, కత్తి ఎల్లా గౌడ్,కొండమీద రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

### -ఆలయ కమిటీ చైర్మన్ మార్తి చంద్రమౌళి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి పార్వతీ సమేత ఉత్తరేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ గా మార్తి చంద్రమౌళి ధర్మకర్తలు గా సామల కోటేశ్వరరావు చిట్టెంశెట్టి వెంకటేశ్వర్లుకొమ్మనబోయిన సీతారాములు రాజపుత్ర సీతారాం సింగ్ పగిడికత్తుల సుజాత లింగం శ్రీను ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు నెల్లూరు భద్రయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద మౌలిక వసతులపై పూర్తి దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే వివేకానంద్

## లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన



**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్, మున్సిపల్ శాఖలతోపాటు సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద మంజీరా నీటి సరఫరా, సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు, లిఫ్టులు మరియు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి,” అని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కరెంట్ మీటర్లను జిహెచ్ఎంసి పేరిలో కాకుండా లబ్ధిదారుల పేర్లకు మార్చి, వారికి బిల్లులు ఇవ్వాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణను మెరుగుపరచి, నివాస సముదాయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్య కేంద్రాలు, మహిళలు, గర్భిణులు, చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దుండిగల్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని, ఇతర అవసరమైన మౌలిక వసతుల కల్పన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు సాబేర్ అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో జనగామ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు,నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారంఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు పోసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల అయ్యప్ప స్వామి దేవస్థానం సమీపాన రోడ్డు ప్రమాదంలో కొమ్మూరి నరసింహారెడ్డి మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలిసి నందున, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చేరుకొని నరసింహారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. కొమ్మూరి వెంట ఉన్న వారిలో డిసిసి ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మద్దూరు మండల అధ్యక్షుడు ఉట్ల శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల



లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సనాది భాస్కర్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ పిల్లి విజయ్, మ్యాక మల్లేశం, బూరుగు రాజు, మనోహర్, తాటికొండ సదానందం, సుద్దాల లక్ష్మణ్,బుట్టి బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల బకాయిలు చెల్లించాలని ఎస్ఎఫ్ఐ వినతి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ, శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అధ్వర్యంలో చేర్యాల కొత్త బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ గతంలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, అదేవిధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణిగా వ్యవహరిస్తుంది అని విమర్శించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట ప్రభుత్వం పైచదువులకు విద్యార్థులను విద్యను అభ్యసించకుండా చదువుకు దూరం చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న 8200 వేయిల కోట్లు వెంటనే విడుదల చేయలనీ, లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు దీక్షలకు కూర్చుంటమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ రాజ్, సాయి మరియు రమ్య, జ్యోతి, రాకేష్, అఖిల్, నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మండల లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం నాడు సభ్యులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండాల మురళిదర్ , ఉపాధ్యక్షులుగా టి లక్ష్మణ్ , డి గణేష్, సెక్రటరీగా డాక్టర్ రమేష్ ,జాయింట్ సెక్రటరీగా ఎం యాదగిరి, కోశాధికారిగా బి సుందర్, జాయింట్ ట్రెజరీగా బుక్క శ్రీనివాస్, చాటర్ ప్రెసిడెంట్ గా డాక్టర్ కోటాచలం పాస్ట్ ప్రెసిడెంట్ గా ఎస్ రమేష్, క్లబ్ అడ్వైజర్ గా ఈ వెంకటేశ్వర్లు తోపాటు కాకి వెంకట్ రెడ్డి, జలగం రామచంద్ర గౌడ్, డి పూర్ణ, చంద్రశేఖర్, ఎం నాగచారి, అయిత శ్రీనివాస్, ఎం పద్మారెడ్డి, కే కృష్ణమాచారి తో పాటు డైరెక్టర్ గా నాగానంద్ , విజయేందర్, అనిల్ ,సురేష్ , నాగన్న, లక్ష్మయ్య, నరోత్తం రెడ్డి, సిహెచ్ మురళి ఎన్నికయ్యారు.



# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి

## -రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

## -ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు) కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులంలోని డార్మెంటరీ టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు. అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గలమైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా కొంత సమయం క్రీడలకు కేటాయించాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్ ప్రిన్సిపాళ్లు విజయదుర్గా శైలజ రాజ్యలక్ష్మి ఆర్ఎల్సి అరుణకుమారి ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న పేట ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా, శనివారం చేర్యాల మండలం వీరన్న పేట గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం మరియు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్ణ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు పొన్నబోయిన ఎల్లయ్య , కాంగ్రెస్ నాయకులు కొండాపురం మధు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దింటి రాకేష్, పోకల పరుశరాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నారపాటి జీవన్ బాబు కుటుంబానికి అండగా జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్ కి చెందిన నారపాటి జీవన్ బాబు (55) అనారోగ్య సమస్యల కారణంగా ఇటీవల మృతిచెందారు. నిరుపేద కుటుంబం కావడంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు రేపు జరగబోయే దశ దిన కర్మ కార్యక్రమ నిమిత్తం తన సొంత నిధులు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అర క్వింటా బియ్యం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారితో



పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య నాగయ్య కళ్లెం శేష్ రెడ్డి సాయి అబ్దుల్ కృష్ణ ప్రియాంక నవీన్ మెఫే మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# స్కెలాప్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి

## రైతు సంఘం మండల నాయకులు గుండెబోయిన రవి గౌడ్

## యూనియన్ బ్యాంక్ మేనేజర్ ను కలిసి ఆత్మీయ సన్మానం చేసిన రైతు సంఘం నాయకులు.

**ములుగు అక్షిత బ్యూరో,**

ములుగు జిల్లా జంగాలపల్లి లోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ బాబు ను రైతు సంఘం ఆధ్వర్యంలో మొదటి సారి కలిసిన సందర్భంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం ములుగు మండల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ స్కెలాప్ ప్రకారం రైతు లకు పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ ని కోరారు. ఈ బ్యాంక్ పరిధిలోని 7 గ్రామ పంచాయతీ ల పరిధిలో గల రైతులు ఈ బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుంటున్నారని అందరికి పట్టాలు లెనందున పహాణి నకల్ ద్వారా గతం లో ఇచ్చిన విదంగా రైతు లందరికి పంట రుణాలు యధావిధిగా ఇవ్వాలని అన్నారు. ఇందుకుగాను మేనేజర్ సానుకూలంగా స్పందించి రైతు లకు నిరంతరం సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గుట్ట మీది మునలయ్య ఆలయా ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు, అల్లెం కృష్ణ మూర్తి, ఈక శ్రీనివాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా, విత్తనాలు పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**



కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పోయిందని, రైతులకు అన్ని రకాలుగా నష్టం చేసిందని నంగునూరు మండల తెరాస నాయకులు అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలకు మళ్లీ యూరియా కష్టాలు మొదలయ్యాయిని,ఖరీఫ్ సీజన్‌లో సాగుకు ముందే రైతన్న యూరియా బస్తాల కోసం అష్ట కష్టాలు ప్రారంభమయ్యాయని, మళ్లీ పాత రోజులను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందించడంలో విఫలమైందని టిఆర్ఎస్ నంగునూరు మండలం పార్టీ అధ్యక్షులు అనుగొని లింగం గౌడ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పథకం ఎగనామం పెట్టిందని రైతులకు ఎరువులు అందక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇల్లు పథకం చేపడుతుందని సరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.టిఆర్ఎస్ హయాంలో అన్ని విధాలుగా ప్రజలకు అండగా నిలిచామని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అమలు చేశామని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సాధించాలని విత్తనాలు యూరియా కొరతాను నివారించే రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని,ఆర్థిక పరిస్థితులను పరిగణంలోకి తీసుకోకుండా హామీల ఇచ్చి, ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సీ చైర్మన్లు రాగుల సారయ్య ,సంఘ పురేంధేర్ నాయకులూ దువ్వల మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్, కిష్టారెడ్డి,నాగేంద్రం కనకయ్య లక్సమారెడ్డి,తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి ,మహేందర్ గౌడ్, రాజయ్య ,మల్లయ్య ఆజీద్ ,బాబు ,రమేష్ , పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం

## అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన యువ రైతు బద్దుల రాజు ఆత్మహత్య చేసుకోగా ఆయన మృతికి చింతిస్తూ మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు వీరి వెంట పాల్గొన్నవారు కాంగ్రెస్ నాయకులు గోగు సత్తయ్య యాదవ్, నేరటి రమేష్, గ్రామ పెద్దలు అంతటి మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో కె .వెంకట్ గౌడ్ కి ఘన సన్మానం

## రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**



వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం నాడు టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా సమక్షంలో సీనియర్ రిపోర్టర్ కే వెంకట్ గౌడ్ కు జిల్లాలో నూతనంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికైన సందర్భంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) వేదికగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ అందరి సమక్షంలో సన్మానిస్తూ వారు మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఎప్పుడు ప్రజల కోసం తన ఆలోచన విధానంలో నిరంతరం పత్రిక రంగంలో కూడ తన సేవలను అందిస్తూ గతంలో కూడ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఉంటూ పత్రికా రంగానికి నిజమైన జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్ తో అక్రిడేషన్ కార్డులను ఇప్పించుటకు తన బాధ్యతలను నిర్వహించిన వ్యక్తి అందరిలో మంచితనంతో కలుపుకుపోయే గుణం ఉన్న మంచి వ్యక్తిని కొనియాడారు. వనపర్తి జిల్లా ప్రజల కోసం తనకు ఇచ్చిన బాధ్యతను న్యాయం చేయుటకు మన వంతు సహకారాన్ని కూడ అందించాలని అందరిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాధవరావు, కో- కన్వీనర్ రాజు,సీనియర్ రిపోర్టర్స్ మల్యాల బాలస్వామి, ఉషన్న, పూర్ణ రెడ్డి, విజయ్, మన్యం, రవికాంత్, నా కొండ, తిరుపతయ్య, రాజేంద్రప్రసాద్, అరుణ్ రాజ్, అంజి, నరసింహారాజ్, అరుణ్, జయన్న, శివకుమార్, పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

## పార్టీ భవిష్యత్‌పై చర్చ, కేసీఆర్ సూచనలు

**వనపర్తి,అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును నందినగర్ నివాసంలో శుక్రవారం పార్టీ నేతలు కలిశారు. ఈ భేటీలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు పాల్గొన్నారు.కెసిఆర్ ఆరోగ్యం, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న నేతలు, అనంతరం పార్టీ భవిష్యత్, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమస్యలు, జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ పార్టీ పునర్నిర్మాణం గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కెసిఆర్ నాయకత్వం ప్రజలకు రక్షణలా ఉంది. ఆయన మార్గదర్శకత్వం మాకు దిశానిర్దేశం చేస్తోంది," అని అన్నారు. భేటీలో పార్టీలో ప్రజల విశ్వాసం పెంచే కార్యాచరణలపై కూడా నేతలు చర్చించినట్లు సమాచారం.



# గ్రామ భద్రతకు కొత్త అడుగు

## కడిపికొండలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ల నియామకం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రామ భద్రతకు మరింత బలాన్నిచ్చే దిశగా మడికొండ పోలీస్ స్టేషన్ కీలక కార్యక్రమాన్ని చేపట్టింది. శనివారం కడిపికొండ శివాలయం వద్ద "విలేజ్ పోలీస్ ఆఫీసర్" (వీపీఓ) ప్రోగ్రామ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ఐపీఎస్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి హాజరై విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమాన్ని మడికొండ సీఐ పి.కిషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాజ్ కుమార్ సమన్వయంతో ఏర్పాటు చేశారు. సీపీ ఆదేశాల మేరకు నియమించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్లు స్థానిక గ్రామాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ, సమాచారం సేకరణ, పోలీసులకు ప్రజల మధ్య వంతెనలా పనిచేయనున్నారన్నారు. గ్రామస్థాయిలో నేరాల నివారణ, అవగాహన కల్పనకు వీరి పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కడిపికొండ, మడికొండ, రాంపేట, బట్టుపల్లి, కొత్తపల్లి, తరాలపల్లి, కుమ్మరిగూడెం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బడే సాహెబ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఎన్నికైనారు. ఖమ్మం లో దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహానేత ఫకీర్ సాహెబ్ సేవలు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పనిచేయాలని సభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (కైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో దూదేకుల కులస్తులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ మరియు ఖమ్మం లో దూదేకుల సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.





# పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ కు ఆర్థిక సాయం అందించిన మిరియాల ప్రీతం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవం సందర్భంగా జూలై 6 2025 సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి నందు నిర్వహిస్తున్న కార్యక్రమానికి సహాయార్థం కోసం వచ్చిన పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ కి 50,000 ఆర్థిక సాయం అందించిన మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్స్ మరియు డైలీ వర్కర్స్ కుటుంబాలలో పై చదువులు చదవడానికి ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకి ఆర్థిక సాయం చేస్తూ వాళ్లకి ట్యూషన్ చెప్తూ పై చదువులు చదివిస్తూ మంచి కంపెనీలో జాబ్ వచ్చేంతవరకు వాళ్లకి ట్రైనింగ్ ఇస్తున్న పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు ఎల్లప్పుడు సంస్థ కి అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిర్యాల రాఘవరావు పి ఎస్ ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి శ్రీనివాస్ మరియు ట్రస్ట్ లో చదువుకుంటున్న పిల్లలు పాల్గొనడం జరిగింది.

# మొహర్రం త్యాగానికి స్ఫూర్తికి ప్రతీక -మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మొహర్రం త్యాగానికి స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వాసం న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం శాంతి న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం ధర్మబద్ధత సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.



## తొలి ఏకాదశి శుభాకాంక్షలు

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం నాడు మీడియా కు ప్రకటన విడుదల చేసారు. ఇది తెలుగు సంప్రదాయాల్లో ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్వదినమని పవిత్రతకు ప్రతీకగా పరిగణించబడే ఈ రోజున ఉపవాస దీక్ష ధ్యానాలు చేయడం ద్వారా మనస్సుకు ప్రశాంతతను కలుగుతుందన్నారు.

# సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విద్య సంస్థలు, ఆశ్రమాలు, టెక్ కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, కె.కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కమిటీ పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో కొమురవెల్లి ఎమ్మార్వో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ కి వినతిపత్రం అందజేశారు.

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు కొమురవెల్లి మండల కమిటీ అద్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కర్రోళ్ల లెనిన్ రాజ్ మాట్లాడుతూ గతంలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించింది. అదేవిధంగా నేడు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరిస్తుంది అని విమర్శించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పైచదువులకు విద్యార్థులను విద్యను అభ్యసించకుండా చదువుకు దూరం చేస్తుందని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న 8200 వేయిల కోట్లు విడుదల చేయలనీ వారు అన్నారు. వెంటనే స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా జాప్యం చేస్తే జిల్లా కలెక్టరేట్ ల ముందు దీక్షలకు కూర్చుంటమనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చందు, ప్రణీత్, భరత్, మధు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోదామును పరిశీలించిన... కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి... ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ తహసీల్దార్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చిమ్మపూడి ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామ ంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామా చేసినారు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వాళ్లకి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో న్యాయం చేయలేక పోతున్నామన్న భావనతో రాజీనామా చేసి చిమ్మపూడి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జోన బోయిన పాపయ్య కి రాజీనామా పత్రాన్ని అందించారు. కొత్తగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ వాళ్ళకి అన్యాయం జరిగింది మొత్తం టిఆర్ఎస్ వాళ్ళకి ఇచ్చినారని అధికారులు ఇందిరమ్మ కమిటీ కి సంబంధం లేకుండా వాళ్ళ సొంతంగా పేర్లు ఇచ్చినారు దాని ద్వారా గ్రామంలో పక్కా కాంగ్రెస్ వాళ్లకి న్యాయం చేయలేక పోయామని రాజీనామాలు సమర్పించారు. ఈ రాజీనామా చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులలో షేక్ రహీం పాషా పరిమిశెట్టి నరేష్ లింగాల వెంకటరెడ్డి కన్నం నరేష్ షేక్ మీరాంబీ లు ఉన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శనివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు పూజారి గోపిచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదాన్ని అందజేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి, కొత్తమాసు మధుసూదన్ శోభారాణి, సోమ నరసింహ చారి ,కసిరెడ్డి ఇంద్రారెడ్డి ,కామిశెట్టి రాధా కిషన్, కోట సుధాకర్, వనం బిక్షం మణెమ్మ, భూసాని యాదగిరి వరమ్మ, మిరియాల వెంకటయ్య ,సాల్వేరు భాగ్యలక్ష్మి, బైరగోని రాజిక ,పోత్కాని జ్యోతి, బాలగోని కలమ్మ, శోభ, వోగే రాజేష్ సరిత, కనకాల శశిధర్ రెడ్డి, శివరాత్రి రమేష్, తడక మల్ల వేణు ,కానుకుర్తి దొంత యాదగిరి, రవ్వ పాండు, పెండం శ్రీహరి,జిల్లా అశోక్, ఏలూరి శీను, పసునూరి ధనుంజయ, పున శ్రీను, సూర్య పెల్లి చంద్రం, గంగుల మురళి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు.

# కోర్టుల తనిఖీ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నాగరాజు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని కోర్టులను శనివారం తనిఖీ చేశారు. తొలిసారి మిర్యాలగూడకు వచ్చిన ఆయనకు ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎ.భూపతిరెడ్డి, కోశాధికారి సాయికుమార్ లు మొక్క అందించి స్వాగతం పలికారు. సముదాయంలోని ఐదో అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో, మూడో జూనియర్ సివిల్ జడ్జి, స్పెషల్ కోర్టులలో సెక్షన్లను, రికార్డులను, అదేవిధంగా న్యాయమూర్తుల నివాస గృహాలను పరి శీలించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులను పరిష్కరించాలని కోరారు. కోర్టులో పెండెన్సీ తగ్గించాలనీ ఆయన కోరారు. బార్ అసోసి యేషన్ లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ కోర్టు ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్, జీరాక్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కరణం లింగయ్య, శ్రీనివాస్, బాలు, నాయుడు,ఎల్లయ్య, ప్రసాద్, ఎండి.ఇబ్రాహీం ఉన్నారు.

# నేటి టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

## టిడబ్లుజెఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు హామీదుద్దీన్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హామీదొద్దీన్ కోరారు. శనివారం ఐఎంఏ భవనంలో సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణపై నిర్వహిస్తున్న కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గుండెపురి వెంకన్న, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజు, సీనియర్ పాత్రికేయులు, నాజీముద్దీన్, కందుల రాంప్రసాద్, నాగేందర్, నక్క శ్రీనివాస్, శ్యామ్, కొండలు, శివ పాల్గొన్నారు.

